A1TV NEWS

నేటి ఆంధ్రప్రగతి

APTEL 2023/16425

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)
సెల్: 8121133006
9494220260
ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 151 శుక్రవారం 29 డిసెంబర్ 2023 పేజీలు 4. వేల :4 /

# విశ్వసనీయతకు ఈ ప్రభుత్వం మారు పేరు

**-జనవరి 1 నుంచి వైయస్ఆర్ పెన్షన్ కానుక రూ.3వేలకు పెంపు.**

**-జనవరి19న అంబేద్కర్ విగ్రహావిష్కరణ.**

**-ఫిబ్రవరి 5 నుంచి 14 వరకూ వైయస్ఆర్ చేయూత.**

ఆంధ్ర ప్రగతి తాడేపల్లి డిసెంబర్ 28:
జిల్లా కలెక్టర్లతో సీఎం జగన్ గురువారం తాడేపల్లిలోని తన కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. పెన్షన్లు, ఆసరా, చేయూత పథకాలపై అధికారులతో సీఎం సమావేశం చేపట్టారు . అంబేద్కర్ విగ్రహం ప్రారంభోత్సవం తదితర కార్యక్రమాలపై కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు.
జనవరిలో 3, ఫిబ్రవరిలో 1, మొత్తంగా నాలుగు ప్రధానమైన కార్యక్రమాలు చేస్తున్నామని, ఎక్కడాకూడా పొరపాట్లు లేకుండా చూసుకోవాలని సీఎం సూచించారు. ప్రతి కార్యక్రమానికి ప్రీలాంచ్, లాంచ్, పోస్ట్ లాంచ్ కార్యక్రమాలు ఉంటాయని, అవి సక్రమంగా నడిచేలా కలెక్టర్లు షెడ్యూల్ చేసుకోవాలని సీఎం ఆదేఏశించారు. జనవరి నుంచి వైఎస్సార్ పెన్షన్ కానుక రూ.3 వేలకు పెంచుతాం. రూ.3 వేలకు పెన్షన్ పెంచుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీని పూర్తిగా



నెరవేరుస్తున్నామని, విశ్వసనీయతకు ఈ ప్రభుత్వం మారు పేరు అని రుజువు చేస్తున్నామని సీఎం చెప్పారు. **మిగతాది 2లో...**

# సీఎం జగన్ సమక్షంలో వైసీపీలో చేరిన మాజీ క్రికెటర్ అంబటి రాయుడు.

ఆంధ్ర ప్రగతి తాడేపల్లి డిసెంబర్ 28:
భారత మాజీ క్రికెటర్ అంబటి తిరుపతి రాయుడు సిఎం క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం నారాయణ స్వామి, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి పాల్గొన్నారు. గుంటూరు లోక్‌సభ స్థానం నుంచి ఆయన ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. ఏపీ సీఎం జగన్‌ను గతంలోనే కలిశారు రాయుడు. తన టీమ్ సి కె ఎస్ ఇటీవల గెలిచిన ఐపీఎల్ 2023 ట్రోఫిని సీఎంకు చూపించారు. గత కొంతకాలంగా రాజకీయాల్లోకి రావాలనే ఆసక్తిని అంబటి రాయుడు వ్యక్తం చేస్తున్నారు. గుంటూరు జిల్లా పొన్నూరుకు చెందిన అంబటి రాయుడుకి దూకుడుతనం ప్రదర్శించే తత్వం ఉంది. కాపు



సామాజికవర్గానికి చెందిన అంబటి రాయుడు ఇటీవలి కాలంలో గుంటూరు జిల్లాలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. స్థానిక పరిస్థితులపై ఓ అంచనాకు వచ్చాక వైసీపీలో చేరారు.

# ఏపీ పై కాంగ్రెస్ స్పెషల్ ఫోకస్..

**-వంద రోజుల యాక్షన్ ప్లాన్ రెడీ.!**

ఆంధ్ర ప్రగతి అమరావతి డిసెంబర్ 28:
ఆంధ్రప్రదేశ్‌పై కాంగ్రెస్ స్పెషల్ ఫోకస్ పెట్టింది. వంద రోజుల యాక్షన్ ప్లాన్‌తో ఎన్నికల వ్యూహాలకు పదును పెడుతోంది. సభలు, సమావేశాలతో ప్రజల్లోకి వెళ్లేలా ప్లాన్ చేస్తున్నారు ఏపీ కాంగ్రెస్ నేతలు తాజాగా ఢిల్లీలో జరిగిన సమావేశంలోనూ ఏపీ కాంగ్రెస్ నేతలకు కీలకాంశాలపై దిశానిర్ధేశం చేశారు ఏఐసీసీ అగ్ర నేతలు. ఇంతకీ.. ఏపీ కాంగ్రెస్ ముందున్న లక్ష్యమేంటి?.. వచ్చే ఎన్నికలను ఎలా ఎదుర్కొనబోతోంది?
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన తర్వాత పదేళ్లకు తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఇప్పుడు ఇదే ఉత్సాహంతో ఏపీలోనూ బలాన్ని పెంచుకోవాలని ప్రయత్నాలు చేస్తోంది కాంగ్రెస్. వచ్చే ఎన్నికల్లో ఉనికి చాటుకోవాలని అడుగులు వేస్తోంది. దానికోసం భవిష్యత్ కార్యాచరణను రూపొందించింది కాంగ్రెస్ అధిష్టానం తాజాగాఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన ఏపీ కాంగ్రెస్ సమన్వయ భేటీ జరిగింది. ఈ సమావేశంలో.. రాహుల్‌గాంధీ, కేసీ వేణుగోపాల్, మాణిక్కం ఠాగూర్, ఏపీ పీసీసీ చీఫ్ గిడుగు రుద్రరాజు, రఘువీరారెడ్డి, జేడీ శీలంతోపాటు పలువురు సీనియర్ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా.. ఏపీలో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి అనుసరించాల్సిన వ్యూహాలు, పొత్తులు, చేరికలు, పార్టీ బలోపేతం, కాంగ్రెస్ గ్యారెంటీలపై సుదీర్ఘంగా చర్చ జరిగింది. ఇక.. సంక్రాంతి పండుగ తర్వాత 100 రోజుల యాక్షన్ ప్లాన్‌కు రెడీ అవుతోంది ఏపీ కాంగ్రెస్.
పార్టీ శ్రేణుల్లో జోస్ నింపేలా అంధ్రప్రదేశ్‌లో మూడు సభలు నిర్వహించాలని కాంగ్రెస్ నేతలు నిర్ణయించారు. ఆ సభలకు ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేతో పాటు రాహుల్ గాంధీ, ప్రియాంకను ఏపీ పీసీసీ చీఫ్ రుద్రరాజు ఆహ్వానించారు. అమరావతి, ఉత్తరాంధ్ర, రాయలసీమను కవర్ చేసేలా సభలకు ప్లాన్ చేస్తున్నారు. దాంతోపాటు.. ఘర్ వాపసీ ద్వారా గతంలో పార్టీ వీడిన సీనియర్లను ఆహ్వానించబోతోంది. కీలక నేతలకు టచ్‌లోకి వెళ్లేందుకు ప్లాన్ చేస్తోంది. ఈ క్రమంలోనే ఏపీలో 15శాతం ఓట్లు లక్ష్యంగా ప్రణాళిక సిద్ధం చేసుకున్నామన్నారు కాంగ్రెస్ సీనియర్ నేత జేడీ శీలం. ఎస్సీ, ఎస్టీ, క్రిస్టియన్, ముస్లిం వర్గాలకు చేరువయ్యేందుకు త్వరలోనే ఏపీవ్యాప్తంగా యాత్ర చేయబోతున్నట్టు ప్రకటించారు.
షర్మిల అంశంపైనా ఏఐసీసీ సమావేశంలో ఏపీ కాంగ్రెస్ నేతలను ఆరా తీశారు. అయితే.. షర్మిల చేరికకు సంబంధించి సంచలన వ్యాఖ్యలు చేశారు జేడీ శీలం. వైఎస్ కుటుంబంలో చిచ్చు పెట్టడం తమ ఉద్దేశం కాదని.. కాంగ్రెస్ బలోపేతమే లక్ష్యమన్నారు. ఇక.. షర్మిల చేరిక విషయంలో రాహుల్‌గాంధీ పార్టీ



నేతల అభిప్రాయాలు తీసుకున్నట్టు చెప్పారు జేడీ శీలం. ఇక.. ప్రత్యేక హెూదా, పోలవరం, రాజధాని సహా ఏడు గ్యారెంటీలతో ఏపీలో ప్రచారం చేస్తామన్నారు జేడీ శీలం. త్వరలోనే రాహుల్, ప్రియాంక కూడా సభలకు హాజరవుతారన్నారు.
మొత్తంగా.. విభజన తర్వాత గత రెండు ఎన్నికల్లో డీలా పడ్డ ఏపీ కాంగ్రెస్.. వచ్చే ఎన్నికల్లో ఉనికి చాటుకునేందుకు ప్రయత్నిస్తోంది. కర్నాటక, తెలంగాణ విజయాల ఉత్సాహంతో దూకుడు పెంచాలని డిసైడ్ అయింది. గ్యారెంటీలతో ప్రత్యర్థులకు గట్టి షాక్‌లు ఇస్తూ వస్తున్న కాంగ్రెస్.. ఏపీలోనూ అదే ప్లాన్‌ను అమలు చేయాలని భావిస్తోంది.

# హైకోర్టులో వైసీపీ సర్కార్‌కు మరో ఎదురుదెబ్బ




అమరావతి,డిసెంబర్ 28:
వైసీపీ సర్కార్‌కు హైకోర్టులో మరో ఎదురుదెబ్బ తగిలింది. విశాఖకు కార్యాలయాల తరలింపుపై హైకోర్టులో గురువారం విచారణ జరిగింది. ప్రభుత్వ లంచ్‌మోషన్ పిటిషన్‌ను ధర్మాసనం తిరస్కరించింది. క్యాంపు ఆఫీస్‌ల ఏర్పాటుపై సింగిల్ జడ్జి దగ్గర రైతుల పిటిషన్లు త్రిసభ్య ధర్మాసనానికి పంపారని సీజే ధర్మాసనం ముందు ప్రభుత్వ లాయర్ సుమన్ చెప్పారు. తీర్పు వచ్చే వరకు ఆఫీస్‌లు తరలించవద్దని సింగిల్ జడ్జి ఆదేశాలు ఇచ్చారని ప్రభుత్వ న్యాయవాది తెలిపారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిపై ప్రభుత్వం సమీక్ష చేయలేకపోతుందని లాయర్ వెల్లడించారు. లంచ్‌మోషన్‌కు అనుమతి ఇవ్వాలని ప్రభుత్వ లాయర్ చెప్పగా.. ఇందులో అత్యవసరం ఏమీలేదని సీజే ధర్మాసనం పేర్కొంది. తదుపరి విచారణ జనవరి 2కు హైకోర్టు వాయిదా వేసింది.

# జనవరి 1 లోగా వైసీపీ పార్టీ నుండి ఇన్‌చార్జిల మార్పు..!!

**-సుమారు 60 స్థానాల్లో కొత్త ముఖాలు వచ్చే చాన్స్?**

ఆంధ్ర ప్రగతి అమరావతి డిసెంబర్ 28:
ఆంధ్రప్రదేశ్ లో ఎన్నికల కోసం అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఎంపికపై సీఎం జగన్ కసరత్తు వేగవంతం చేసారు. గురు, శుక్రవారాల్లో జాబితా ప్రకటించేలా ముందుకెళుతున్నారు. సుమారు 60 స్థానాలకు కొత్త ముఖాలు రానున్నాయి. ఇప్పటికే పలు స్థానాలకు ఇంచార్జిలు మార్పు చేసిన వైసీపీ అధినేత.. మరిన్ని స్థానాలకు ఇంచార్జిలు ప్రకటించే దిశగా కసరత్తు చేస్తున్నారు. పార్టీ రీజినల్ కోఆర్డినేటర్లతో సమావేశంలో సీట్ల ప్రకటనపై కీలక నిర్ణయం తీసుకున్నారు వైసీపీ అధినేత వచ్చే ఎన్నికల కోసం అభ్యర్థుల ఎంపిక పై పూర్తి స్థాయిలో దృష్టి పెట్టారు సీఎం జగన్. ఇప్పటికే 11 స్థానాలకు ఇంచార్జిల మార్పుతో మొదటి జాబితా ప్రకటించిన వైసీపీ అధిష్టానం. మలివిడత జాబితా కోసం కసరత్తు చేస్తోంది.
మొదటి లిస్ట్ తర్వాత ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాతో పాటు రాయలసీమకు చెందని పలువురు ఎమ్మెల్యేలతో వన్ టూ వన్ సమావేశమయ్యారు సీఎం జగన్. సీటు ఎందుకు ఇవ్వలేకపోతున్నదనే దానిపై సర్వే నివేదికలను అభ్యర్థుల ముందుంచారు. పార్టీ అధికారంలోకి రాగానే సీటు కోల్పోయిన వారందరినీ ఆదుకుంటామని చెప్పుకొస్తున్నారు. వారం క్రితమే రెండో లిస్ట్ విడుదల అవుతుందని అందరూ భావించినప్పటికీ కాస్త ఆలస్యం అయింది. తాజాగా బుధవారం తాడేపల్లి కేంద్రంగా కీలక సమావేశాలు జరిగాయి. నిన్న ఉదయం నుంచి సాయంత్రం వరకూ అభ్యర్థుల ఎంపికపైనే సీఎం ఫోకస్ పెట్టారు. ముఖ్యంగా ఉత్తరాంధ్ర రాయలసీమకు చెందిన ఎమ్మెల్యేలు సీఎం క్యాంప్ కార్యాలయానికి వచ్చారు.
ఇలా క్యాంప్ ఆఫీస్ కి వచ్చిన వారిలో చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు, రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు, పెందుర్తి ఎమ్మెల్యే అదీప్ రాజ్, విశాఖ సౌత్ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్,కొట్టు సత్యనారాయణ, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, పెనుకొండ ఎమ్మెల్యే శంకర నారాయణ, కదిరి ఎమ్మెల్యే సిద్దా రెడ్డితో పాటు కళ్యాణదుర్గం ఎమ్మెల్యే ఉషశ్రీ చరణ్ ఉన్నారు. సీఎం నిర్ణయం ఎలా ఉన్నా పార్టీ గెలుపుకోసం పనిచేస్తామని ఎమ్మెల్యేలు చెబుతున్నారు. తాను మాత్రం నియోజకవర్గం అభివృద్ధి పై చర్చించేందుకే క్యాంప్ ఆఫీస్ కు వచ్చానన్నారు ధర్మశ్రీ.. తనకు చోడవం టిక్కెట్ వస్తుందని ఆశిస్తున్నట్లు చెప్పుకొచ్చారు.
సీఎం క్యాంప్ ఆఫీస్ లు ఎమ్మెల్యే లు క్యూ కడుతుండగా మరోవైపు ప్రకాశం జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డితో ఆ జిల్లాకు చెందిన పలువురు ఎమ్మెల్యేలు సమావేశమయ్యారు. మంత్రి సురేష్, ఎమ్మెల్యే బాలినేని, ఎంపీ మాగుంట శ్రీనివాసుల రెడ్డి, మార్కాపురం ఎమ్మెల్యే కుందూరు నాగార్జున రెడ్డి ఉన్నారు. కొండెపి సీటు అంశంపై చర్చించినట్లు తెలిసింది. ఇక సాయంత్రం పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ లతో సీఎం జగన్ సమావేశమయ్యారు. వచ్చే నెలలో అమలు చేసే కీలక సంక్షేమ పథకాలను ప్రజల్లోకి ఎలా తీసుకెళ్లాలని దానిపై దిశానిర్దేశం చేసినట్లు సజ్జల చెప్పారు.
పార్టీ అభ్యర్థుల ఎంపికపైనా చర్చించినట్లు సజ్జల తెలిపారు. జిల్లాలవారీగా మార్పులు, చేర్పులపై సీఎం జగన్ వారికి



దిశానిర్ధేశం చేసినట్లు తెలిసింది. ఎవరెవరికి సీట్లు ఇవ్వడం లేదనే విషయాన్ని రీజినల్ కోఆర్డినేటర్ల వద్ద చర్చించినట్లు సమాచారం. మరో రెండు రోజుల్లో 60 సీట్లకు అభ్యర్థుల ఎంపిక పై ప్రకటన రానుంది. జనవరి ఒకటి నుంచి ప్రారంభించే పెన్షన్ల పెంపు కార్యక్రమంలో కొత్త ఇంఛార్జీలు పాల్గొనేలా సీఎం ముందుకెళుతున్నారు.

# క్లెయిమ్స్ అండ్ అభ్యంతరాలను వెంటనే క్లియర్ చేయండి.

## -ఈఆర్ఓ, ఏఈఆర్వోలను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల, డిసెంబరు 28:
స్వచ్ఛమైన, పారదర్శకమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు సంబంధించి స్వీకరించిన క్లెయిమ్స్ అండ్ అభ్యంతరాలను వెంటనే క్లియర్ చేయాలని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ ఈఆర్ఓ, ఏఈఆర్వోలను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో ఓటర్ల జాబితాలో చేర్పులు, మార్పులు, తొలగింపులు, ఎన్నికల సన్నద్ధత తదితర అంశాలపై జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డితో కలిసి ఆర్డీవోలు, అన్ని మండలాల తాసిల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు సంబంధించి పెండింగ్ వున్న ఫారం-6, ఫారం-7, ఫారం-8లో ఉన్న 924 దరఖాస్తులను నాణ్యతతో త్వరితగతిన పరిష్కరించాలని ఈఆర్ఓ, ఏఈఆర్వోలను ఆదేశించారు. అలాగే ఎన్నికల పాపులేషన్ రేషియో, జెండర్ రేషియో, జంక్ క్యారెక్టర్స్,10 కంటే ఎక్కువ ఓట్లు వుండి పెండింగ్ లో ఉన్న అంశాలపై కలెక్టర్ అడిగి తెలుసుకుంటూ ఆలస్యం కావడానికి గల కారణాలపై ప్రశ్నించారు. ఎన్నికల విధులలో నిర్లక్ష్యం పనికిరాదని... భారత ఎన్నికల సంఘం సూచించిన ఆదేశాలను తప్పక అనుసరిస్తూ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నంద్యాల పట్టణంలో ఓటర్ల సవరణకు సంబంధించి అనేక ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో సంబంధిత అధికారులు ప్రత్యేక తీసుకొని ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఇంటింటి సర్వేలో పూర్తిస్థాయి విచారణ చేపట్టి ఓటర్ల జాబితాలో సవరించి స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు కృషి చేయాలన్నారు. 18, 19 సంవత్సరాల యువ ఓటర్ల నమోదుపై దృష్టి సారించి నమోదు చేయించాలని కలెక్టర్ ఆదేశించారు.
అన్ని మండలాల్లో ఎన్నికల ప్రక్రియకు సంబంధించి ఏపీవోలు, పిఓలు, మైక్రో అబ్జర్వర్లు, మాస్టర్ ట్రైనర్లు,



డిస్పాచ్ సెంటర్లు, స్ట్రాంగ్ రూములు తదితర అంశాలపై ఈఆర్ఓ, ఏఈఆర్వోలను కలెక్టర్ అడిగి తెలుసుకుంటూ పెండింగ్లో ఉన్న అంశాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో నంద్యాల, ఆత్మకూరు, డోన్ ఆర్డీవోలు శ్రీనివాసులు, ఎం దాసు, వెంకటరెడ్డి, అన్ని నియోజకవర్గాల ఏఈఆర్వోలు, ఎన్నికల విభాగపు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వసనీయతకు ఈ ప్రభుత్వం మారు పేరు

రెండో కార్యక్రమం జనవరి 19న అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్నామని సీఎం తెలిపారు.మూడో కార్యక్రమం జనవరి 23 నుంచి 31 ఆసరా కార్యక్రమం జరుగుతుందని, నాలుగో కార్యక్రమం వైఎస్సార్ చేయూత కార్యక్రమం ఫిబ్రవరి 5 నుంచి 14వరకూ కొనసాగుతుందని సీఎం వెల్లడించారు. ప్రభుత్వం చాలా ప్రతిష్ఠాత్మకంగా ఈ కార్యక్రమాలను నిర్వహిస్తుందని పేర్కొన్నారు, అర్హత ఉండీ ఎవరైనా ఎక్కడైనా మిగిలిపోయిన సందర్భాల్లో వారికి పథకాలు వర్తింపు చేసే బై యాన్యువల్ కార్యక్రమం జనవరి 5న జరుగుతుందని. ఈ కార్యక్రమం జరిగే లోపే దాదాపు 1.7 లక్షల పెన్షన్లు ఒకటో తేదీ నుంచే ఇస్తారని స్పష్టం చేశారు. 66,34,742మందికి రూ.1968 కోట్లకుపైగా పెన్షన్ల రూపంలో అందుతాయని సీఎం తెలిపారు.
"మన ప్రభుత్వం రాకముందు ఎన్నికలకు 2 నెలల ముందు వరకూ పెన్షన్ కేవలం రూ.1000 మాత్రమే ఇచ్చేవారు. మనం అధికారంలోకి వచ్చిన తర్వాత 2,250 లు చేశాం. ఇప్పుడు రూ.3 వేల వరకూ పెంచుకుంటూ వచ్చాం. నెలకు 400 కోట్ల మాత్రమే గత ప్రభుత్వంలో సగటున పెన్షన్ల కోసం ఖర్చు చేసేవారు. ఇప్పుడు నెలకు రూ.1950 కోట్ల ఖర్చు చేస్తున్నాం. మన రాకముందు పెన్షన్ల సంఖ్య 39 లక్షలు, ఇప్పుడు 66 లక్షలు. ప్రతి అడుగులోనూ కూడా ఏ లబ్ధిదారు మిగిలిపోకూడదు, ప్రతి ఒక్కరికీ కూడా మంచి జరగాలి. ఎవ్వరూ కూడా ఇబ్బందులు పడకూడదని ఎప్పుడూ లేని విధంగా వాలంటీర్, సచివాలయ వ్యవస్థను గ్రామస్థాయిలో తీసుక వచ్చాం. ఆదివారమైనా, పండుగైనా సరే ఒకటో తారుఖీన చిక్కటి చిరునవ్వుతో పెన్షన్ను ఇంటివద్దే ఇచ్చే పరిస్థితిని, మార్పును తీసుకురాగలిగాం. ఈ నాలుగున్నర సంవత్సరాల కాలంలో ఈ మార్పును తీసుకురాగలిగాం. ఈ మార్పును ఎలా తీసుకు రాగలిగామన్నది ప్రతి గడపకూ తెలియజేయాల్సిన అవసరం ఉంది" అని సీఎం పేర్కొన్నారు.
మన ప్రభుత్వం విశ్వసనీయతకు మారుపేరుగా నిలిచిందని సీఎం పేర్కొన్నారు. ఈ సందేశం ప్రతి ఒక్కరికీ చేరాలని సూచించారు. పెన్షన్ల పెంపు కార్యక్రమంలో భాగంగా 3వ తేదీన కాకినాడలో తాను పాల్గొంటున్నట్లు సీఎం తెలిపారు. అవ్వాతాతలు వేచిచూసే పరిస్థితి లేకుండా 1వ తేదీనే ప్రారంభం అవుతుందని అన్నారు. ప్రజా ప్రతినిధులు అందరూ కూడా పెన్షన్ కానుక కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యేలు ప్రతి మండలంలో కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని అన్నారు. 8 రోజులపాటు పెంచిన పెన్షన్లతో పెన్షన్ కానుక కార్యక్రమం జరుగుతుందని, పెన్షన్తోపాటు నా తరఫున లేఖను కూడా లబ్ధిదారులకు అందించాలని అన్నరు. అలాగే నేను ఇచ్చే వీడియో సందేశం కూడా లబ్ధిదారులకు చేరవేయాలని, ప్రజాప్రతినిధులు, వాలంటీర్లు, ఉత్సహవంతులు ఈ కార్యక్రమంలో పాల్గొనేలా చూడాలని సీఎం పేర్కొన్నారు. ప్రభుత్వం తీసుకున్న చర్యలను ప్రతి లబ్ధిదారులకు తెలియాలని, ఏడాదికి దాదాపు రూ.23 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు.
"మన ప్రభుత్వం రాకముందు పొదుపు సంఘాలు పూర్తిగా కుదేలైపోయాయి. ఏ గ్రేడ్, బి గ్రేడ్ సంఘాలు మరింతగా పడిపోయాయి. 18శాతం పైచిలుకు అక్కౌంట్లన్నీకూడా అవుట్ స్టాండింగ్, ఎన్పీఏల స్థాయిలోకి వెళ్లిపోయాయి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కుదేలైపోయింది. మనం వారికి చేయూత నిచ్చి ఆసరా, సున్నావడ్డీ, చేయూత, అమ్మ ఒడి పథకాల ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను నిలబెట్టగలిగాం. మహిళల ఆర్థిక స్వావలంబన, సాధికారితను సాధించగలిగాం. క్రమం తప్పకుండా ప్రతి ఏటా లబ్ధిదారులకు అందించగలిగాం. అందుకనే ఈరోజు పొదుపు సంఘాల్లో ఎన్పీఏలు 0.3శాతానికి చేరాయి. అక్క చెల్లెమ్మలకు ఇంతగా తోడు ఉంటే ప్రభుత్వం మనది. ఆసరా కోసమే రూ.25,570 కోట్లు ఖర్చు చేశాం. మూడు విడతలుగా ఇప్పటికే రూ.19,,195 కోట్లు ఇచ్చాం. చివరి విడతగా 6,394 కోట్లు ఇస్తున్నాం. జనవరి 23 నుంచి 31వ తేదీ వరకూ కూడా ఈ కార్యక్రమం కొనసాగుతుంది. ఈ కార్యక్రమం ద్వారా 78.94 లక్షల మంది మహిళలు లబ్ధి పొందారు" అని సీఎం చెప్పారు.
"మహిళల్లో సుస్థర జీవనోపాధి కల్పించాలన్నదే ఆసరా, చేయూత పథకాల ఉద్దేశం. దీని కోసం అనేక మల్టీ నేషనల్, ప్రముఖ కంపెనీలతో టై అప్ చేయించాం. స్వయం ఉపాధి పథకాల ద్వారా వారి జీవితాల్లో వెలుగులు చూడగలుగుతాం. ప్రీలాంచ్, లాంచ్, పోస్ట్ లాంచ్ కార్యక్రమాల్లో మహిళలు, మహిళా సంఘాల్లో అవగాహన కల్పించాలి. మహిళా సంఘాలు తీర్మానాలు చేసుకుంటే ఆసరా కింద ఇచ్చే డబ్బు వారి వ్యక్తిగత ఖాతాల్లోకి వెళ్తుంది. పెన్షన్ కానుక, ఆసరా, చేయూత లబ్ధిదారుల విజయగాథలను వీడియోల రూపంలో పంపాలి. పంపిన వాటిలో అత్యుత్తమమైన వాటికి ఈ బహుమతులు ఇస్తాం. ఇవి మరికొందరిలో స్ఫూర్తిని పెంచుతాయి. ఏ రకంగా ఈ పథకాలు, కార్యక్రమాలు వారి జీవితాలను మార్చాయో ఈ వీడియోల ద్వారా తీసుకోవాలి" అని సీఎం పేర్కొన్నారు.
"సచివాలయాల్లో రూ.10 వేలు, మండల స్థాయిలో రూ.15 వేలు, నియోజకవర్గ స్థాయిలో రూ.20 వేలు, జిల్లా స్థాయిలో రూ.25 వేలు ఇస్తాం.ఫిబ్రవరి 15-16 తేదీల్లోనే ఉత్తమ సేవలు అందించినందుకు వాలంటీర్లకు సేవామిత్ర, సేవా రత్న, సేవా వజ్ర అవార్డులు
వాటితోపాటు లబ్ధిదారులపై ఉత్తమ వీడియోలు పంపినవారికి అవార్డులు. కార్యక్రమాలన్నీ ఉత్సవ వాతావరణంలో జరగాలి. మహిళా సంఘాల కార్యకలాపాలు తెలియజేసే స్టాల్స్ను పెట్టాలి" అని సీఎం అన్నారు.
"ఫిబ్రవరి 5 నుంచి 14వరకూ వైఎస్సార్ చేయూత కార్యక్రమం. ఇప్పటివరకూ రూ.14,129 కోట్లు ఇచ్చాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల్లో 45 ఏళ్ల పైబడ్డ ఉన్న మహిళలకు ఏడాదికి రూ.18,750లు ఇచ్చాం. యూనిక్ లబ్ధిదారులు 31,23,466 మంది ఉన్నారు. ఈ పథకం వారి జీవితాల్లో ఏరకంగా మార్పులు తీసుకు వచ్చిందో తెలియజెప్పాలి. చివరి విడతద్వారా 26,39,703 మంది లబ్ధి పొందుతున్నారు. మహిళల జీవనోపాధి మార్గాలపై వారిలో మరింత అవగాహన కల్పించి, వారికున్న అవకాశాలనుకూడా వివరించాలి" అని సీఎం తెలిపారు

## పేదలకు ఇంటి స్థలాలు ఇస్తే తట్టుకోలేని టిడిపి నాయకులు..

# సంక్షేమ పథకాలు ఇస్తారా?

## -ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి.





ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 28:
రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డు లలిత నగర్ లో కౌన్సిలర్ మురళి వార్డు ఇంచార్జ్ ఆంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి పర్యటించారు.ప్రతి ఇంటి వద్ద ప్రజల నుంచి అపూర్వ ఆప్యాయత దక్కుతోంది. ప్రభుత్వం అందించే పథకాల వివరాలు తెలుసుకుంటున్నందుకు స్థానిక ప్రజలు ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. మా సంక్షేమం కోసం పా టం వ డ ుత ు న్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డికి, మీకు మా ఆశీస్సులు ఉంటాయని దీవిస్తున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పారవి రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్ళి ప్రభుత్వ పథకాల తీరును తెలుసుకునే కొత్త ఒరవడికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. తెలుగుదేశం నాయకులుపేద ప్రజలకు ఇస్తున్న ఇళ్ల స్థలాలపై కోర్టులకు కెళ్ళి అడ్డుపడుతూ ఇప్పుడు ఎలక్షన్ రావడంతో మేము కూడా సంక్షేమ పథకాలు ఇస్తామంటూ అబద్ధపు హామీలను ఇస్తున్నారని తెలుగుదేశం నాయకులు చేసిన పాపాలను ప్రజలు గుర్తుపెట్టుకున్నారని వచ్చే ఎన్నికలలో మరోసారి మీ పతనం తప్పదని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఇషాక్ భాషా, మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా, ఏపీ ఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి, వైసీపీ నాయకులు దేశం సుధాకర్ రెడ్డి, గోపాల్ రెడ్డి ,రఘురాం రెడ్డి, రమణారెడ్డి, గోవింద్ రెడ్డి, అజయ్, సాయి ,డిష్ రమణ, పార్థుడు, జలీల్, మధు, శంకర్ ,శీను ,రెవెన్యూ అధికారులు సచివాలయం సిబ్బంది మున్సిపల్ అధికారులు వార్డు వాలంటరీలు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చెయ్యాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 28:
మున్సిపల్ కార్మికులకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన సమ్మెకు సిపిఐ (యంయల్) ఆర్ ఐ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గాలి రవిరాజ్ (టియుసిఐ)భారత విప్లవ కార్మిక సంఘం డివిజన్ కార్యదర్శి శివప్రసాద్ లు తెలిపారు అనంతరం నంద్యాల పట్టణంలోని టియుసిఐ కార్యాలయం లో పై నాయకులు మాట్లాడుతూ గడిచిన నాలుగున్నర సంవత్సరాలుగా మున్సిపల్ ఉద్యోగుల కార్మికుల సమస్యలు పరిష్కారం చెయ్యాలని ప్రభుత్వానికి ఎన్నో సార్లు




విన్నవించుకున్న వారి కోరికలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైనందున కార్మికులు సమ్మె బాట పెట్టవలసి వచ్చిందన్నారు. గతంలో ప్రతిపక్ష నేతగా ఉన్న జగన్ మోహన్ రెడ్డి మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ కార్మికులందరిని రెగ్యులర్ చేస్తామని సమాన పనికి సమాన వేతనం చెల్లిస్తామని చెప్పిన మాటలు ఏమైయ్యాయని వారు సూటిగా ప్రశ్నించారు. కార్మిక శాఖ ప్రతిపాదనల మేరకు జివో ఆర్ టి నెంబర్ 39 ప్రకారం పంపు ఆపరేటర్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వర్కర్స్ ,సబ్ ఇన్స్పెక్టర్స్, కంప్యూటర్ ఆపరేటర్లు ,బిల్లు కలెక్టర్లు ,స్ట్రీట్ లైటింగ్ ,టౌన్ ప్లానింగ్ ఆఫీసు నిర్వాహణ కార్మికులకు వేతనాలు పెంచుతామని మూడేళ్ళుగా హామీలతోనే సరిపడుతున్నారే తప్ప అమలు చేయడం లేదన్నారు 10-15 ఏండ్లుగా నైపుణ్యంతో కూడిన పనులు నిర్వహిస్తున్న ఇంజనీరింగ్ కార్మికులకు టెక్నికల్ వేతనాలు చెల్లించకుండా ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. మున్సిపల్ కార్మికులకు ఆదాయ పరిమితితో సంబంధం లేకుండా సంక్షేమ పథకాలను అమలు చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ అమలు నోచుకోవడం లేదన్నారు. పట్టణాల విస్తీర్ణం జనాభా పెరుగుదల దృష్యా కార్మికులను పెంచడం లేదన్నారు విశ్వ విపత్తు కరోనా సమయంలో తీసుకున్న అదనపు సిబ్బందికి ఉద్యోగ భద్రత లేదు సిపిఎస్ పెన్షన్ విధానాన్ని రద్దు చేస్తామన్న హామీని కూడా విస్మరించారన్నారు. ఇప్పుడు చేపట్టిన సమ్మెతో నైనా రాష్ట్ర ప్రభుత్వానికి కనువిప్పు కలిగి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని వారు రాష్ట్ర ప్రభుత్వానికి హితవు పలికారు.

## గ్రామస్థాయి నుంచియువత క్రీడల్లో రాణించాలి.

ఆంధ్ర ప్రగతి రుద్రవరం డిసెంబర్ 28:
గ్రామస్థాయి నుంచి యువత క్రీడల్లో రాణించాలని వైసీపీ నాయకుడు సవరం నాగ ముని అన్నారు. గురువారం హరినగరం పంచాయతీ పరిధిలో ఆడదాం ఆంధ్ర పోటీల ను ఆయన ప్రారంభించారు. గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన క్రీడ మైదానంలో వాలీబాల్ పోటీల ను ప్రారంభించారు. అనంతరం ఆయన



మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో యువకులు క్రీడల పట్ల మక్కువ చూపడం లేదన్నారు. యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా క్రీడలను నేర్చుకుని ఆడటం ద్వారా మానసిక ఉల్లాసం, విజ్ఞానం, మనోధైర్యం, స్నేహం, తదితర ప్రయోజనాలు చెకురుతాయి అన్నారు. యువత గ్రామీణ క్రీడల్లో రాణించి రాష్ట్రస్థాయిలో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు ఆదిలక్ష్మి, శివ కృష్ణ, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, క్రీడాకారులు పాల్గొన్నారు

## వేతనాలు పెంచాలని సీఎంకి పోస్ట్ కార్డ్ ఉద్యమం.

ఆంధ్ర ప్రగతి నందికొట్కూర్ డిసెంబర్ 28:
అంగన్వాడి కార్మికులకు న్యాయమైన వేతనాలు అందే వరకు సమ్మె కొనసాగుతుందని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలని, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు గ్రాట్యూటీ చెల్లించాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గురువారం మిడ్తూరు మండల




తహసీల్దార్ కార్యాలయం నుండి పోస్ట్ కార్డ్ లతో ర్యాలీగా పోస్ట్ ఆఫీస్ వరకు నిర్వహించి సీఎం గారికీ పోస్ట్ చేశారు.కార్యక్రమానికి టిడిపి నియోజకవర్గ అబ్జర్వర్ దేవెళ్ల మురళి మండల కన్వీనర్ ఖాతా రమేష్ రెడ్డి మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమానన్ని ఉద్దేశించి ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రఘురాం మూర్తి,రాష్ట్ర కార్యదర్శి ఎం.రమేష్ బాబు లు మాట్లాడారు.కార్యక్రమం లో యూనియన్ నాయకులు పుణ్యవతి, కమలమ్మ,సువర్ణ, కాత్యాయనీ నాగేశ్వరామ్మ,సుబ్బమ్మ భాగ్యమ్మ కార్మికులు పాల్గొన్నారు.

## నియంత పాలనకు రోజులు దగ్గర పడ్డట్టే బెదిరింపులకు బెదిరేది లేదు.- సిఐటియు

ఆంధ్ర ప్రగతి డోన్ డిసెంబర్ 28:
డోన్ పట్టణంలో సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీల రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మె 17వ రోజు గురువారం స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ఎదుట దీక్షా శిబిరంలో కొనసాగింది.పోస్టు కార్డు ఉద్యమం లో భాగంగా దీక్షా శిబిరం నుండి ర్యాలీగా మెయిన్ పోస్ట్ ఆఫీస్ కు చేరుకొని డిమాండ్లతో కూడిన పోస్ట్ కార్డులను ముఖ్యమంత్రి వైయస్.జగన్ మోహన్ రెడ్డి కి పోస్ట్ చేశారు. అనంతరం ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు జి.శేభారాణి, సిఐటియు జిల్లా కార్యదర్శ టి.శివరాం పట్టణ,మండల అధ్యక్షులు నక్కిశ్రీకాంత్, పి.రామాంజనేయులు, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకురాళ్లు సులోచన,
రహమద్బి,సుమలత మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లు,ఆయాలు 17 రోజులుగా రోడ్డున పడ్డా ప్రభుత్వం చర్చల పేరుతో దాటవేత వైఖరి అవలంబించడం మళ్లీ అధికారంలోకి వచ్చాక వేతనాలు పెంచుతాం అనడం అభ్యంతరకరమని ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తున్నారని రెండవసారి మోసపోవడానికి కార్మికులు సిద్ధంగా లేరని ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరవాలని లేదంటే నియంత పాలనకు రోజులు దగ్గర పడ్డట్టేనని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో యశోద, లక్ష్మీస్వరి,సుభద్ర,శ్రీలత, విజయలక్ష్మి,ఆదిలక్ష్మి,ధనలక్ష్మి, శ్యామల,ప్రమీల,మాధవి, అరుణ,మాసుంబి,లక్ష్మీదేవి, నాగలక్ష్మి అంగన్వాడీ టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాల సారథి.. అభివృద్ధి ప్రదాత సీఎం జగన్

**-ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి. -బీసీల పేరు చెప్పుకుని చంద్రబాబు మోసం చేస్తువచ్చాడు: అంజాద్ బాషా**

**-దేశంలోనే అత్యధిక పింఛన్ అందిస్తున్న వ్యక్తి సీఎం జగన్ - ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్.**

ఆంధ్ర ప్రగతి రాయచోటి డిసెంబర్ 28:
ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సీఎం జగన్ చేస్తోన్న మేలును వివరించడానికి వైఎస్సార్‌సీపీ చేపట్టిన సామాజిక సాధికార బస్సుయాత్ర నేడు రాయచోటికి చేరింది. గురువారం మధ్యాహ్నం రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సామాజిక సాధికార బస్సు యాత్ర మధ్యాహ్నం రింగ్‌రోడ్డు నుంచి బంగ్లా వరకు ర్యాలీ సాగి విజయదిందుభి మోగించింది. ఈ బస్సు యాత్రలో పలువురు మంత్రులతో పాటు ఇతర రాష్ట్ర స్థాయి నాయకులు హాజరయ్యారు.. కార్యకర్తలు , అభిమానుల ఉత్సాహంగా పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎం అంజాద్ బాషా మాట్లాడుతూ, గతంలో చంద్రబాబు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ఓట్లతో గెలిచి అన్యాయం చేశారని మండిపడ్డారు. 14 ఏళ్లు పని చేసిన చంద్రబాబు టీడీపీ బీసీల పార్టీ అంటాడు.. బీసీల పేరు చెప్పుకుని మోసం చేశాడు. మన ఓట్లతో గెలిచి మనల్ని మోసం చేశారు. మోసం చేసిన చంద్రబాబు లాంటి వ్యక్తి కావాలా? సామాజిక న్యాయం చేసిన సీఎం జగన్ కావాలా? అని ప్రశ్నించారు.మైనార్టీని మంత్రి చేయని వ్యక్తి చంద్రబాబు. అదే సీఎం జగన్ నన్ను రెండు సార్లు ఎమ్మెల్యేను చేసి డిప్యూటీ సీఎంను చేశాడు. రాయచోటికి చెందిన జకియా ఖానమ్‌ను శాసన మండలి డిప్యూటి ఛైర్మన్‌ను చేశారు. చరిత్ర రాయాలంటే వైఎస్ కుటుంబానికే సాధ్యమౌవుతుంది. అందరిని నా వాళ్లు అని పిలిచే ఏకైక వ్యక్తి వైఎస్ జగన్. రాయచోటి ఈ ఐదేళ్లలో ఎంతో అభివృద్ది చెందింది. రాయచోటి అభివృద్దిలో ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి కృషి ఎంతో ఉంది” అని అంజాద్ బాష ప్రశంసించారు.

రానున్న ఎన్నికల్లో నక్కలు, కుక్కలు, పందులు ఏకమవుతున్నాయి. అయినా భయపడేది లేదు .. సింహం వైఎస్ జగన్ సింగిల్‌గా వస్తారు. 175 స్దానాల్లో వైఎస్సార్‌సీపీ గెలుస్తుంది. 175 స్దానాల్లో టీడీపీకి అభ్యర్ధులు లేరు. మేము ఏరిపారేస్తే వారికి టికెట్లు ఇవ్వాలని చూస్తున్నారు” అని డిప్యూటీ సీఎం వ్యాఖ్యానించారు.

వైఎస్సార్ ఫ్యామిలిని నమ్మి మోసపోయిన వారు ఎవరు లేరని ఎంపీ నందిగం సురేష్ అన్నారు. చంద్రబాబును నమ్మి మోసపోయిన వారు ఎంతో మంది ఉన్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో ఈ తేడా చూసి వైఎస్సార్‌సీపీని గెలిపించండి. ఇప్పుడు మన పిల్లలు ఐక్యరాజ్యసమితిలో మాట్లాడుతున్నారంటే ఇది సీఎం జగన్ పాలన ఘనతేనని కోనియాడారు. కార్యాలయాల చుట్టూ తిరగకుండా పథకాలు అందిస్తున్న వ్యక్తి జగన్ అని ఉద్ఘాటించారు. సీఎం జగన్ కోసం పోరాడే సైనికుడు ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అని ఎంపీ సురేష్ పేర్కొన్నారు.

జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక పేదలకు మంచి జరగాలని అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చారని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. రనేటి సామాజిక సాధికార యాత్ర లక్ష్యం ..ఈ నాలుగున్నరేళ్లలో బడుగు,బలహీన,మైనార్టీ వర్గాలకు జగనన్న వల్ల జరిగిన మేలును తలచుకోవడం. తెలుసుకోవడం. మన రాయచోటి నియోజకర్గానికే ఈ నాలుగున్నరేళ్లలో పథకాల కోసం, అభివృద్ధి పనుల కోసం రూ.1289 కోట్ల ప్రయోజనం




కలిగించారు ముఖ్యమంత్రి. ఒక్క రాయచోటి నియోజకవర్గానికే డీబీటీ ద్వారా రూ.934 కోట్లు, నాన్ డీబీడీ కింద రూ.355 కోట్లు ఖర్చు చేశారుర అని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు.

ముఖ్యమంత్రి జగనన్న కష్టాలు చూశారని, నష్టాలు చూశారని, బాధలు చూశారని, అందుకే ఆయన ముఖ్యమంత్రి కాగానే...ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చారని ఎమ్మెల్యే కొరుముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. అవి నేరుగా ప్రజలకు చేరేలా చేశారని కొనియాడారు.

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలతో మన పేదల బతుకుల్లో వెలుగులు నింపారని ఎమ్మెల్యే అనీల్ యాదవ్ అన్నారు. ఇప్పుడు దేశంలోని ఏ రాష్ట్రంలో ఇవ్వని అత్యధిక పింఛన్లు అవ్వాతాతలకు అందించబోతున్నారని పేర్కొన్నారు. ప్రేమించే మనసు, స్పందించే గుండె ఉన్న ప్రజానాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి అని కోనియాడారు

# జగనన్న శాశ్వత భూహక్కు భూ రక్షణా పథకంలో సర్వేలో అక్రమాలను అరికట్టండి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 28:
సర్వేర్లుఅధికార పార్టీనేతలు కుమ్మక్కు నిజమైన భూ యజమానులకు చేస్తున్న సర్వేర్లు రెవెన్యూ అధికారులు పై కలెక్టర్ చర్యలు తీసుకోవాలి సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ... నంద్యాల జిల్లాలో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న శాశ్వత భూహక్కు-భూ రక్షిత పథకం 20 20 లో అనేక అక్రమాలు జరుగుతున్నాయి.భూమి యజమానులను భూమి రిసర్వ్ అయిన తర్వాత భూమికి చెందిన జి నోటీస్ వచ్చిన తర్వాత సర్వే రికార్డులు పరిశీలించిన తర్వాత వివాదాలను పరిష్కారం చేసి ఆన్లైన్ చేయాలి అలాకాకుండా సర్వేలు ఇస్తారాజ్యంగా గ్రామాలలో అధికార పార్టీ నాయకులు చెప్పిన విధంగా సర్వేలు చేస్తూ అధికార పార్టీకి సరిపోనీ వారివి సర్వే కి తూట్లు పడుతున్నారని ఇలాంటి వారిపై కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపి వారిని సస్పెండ్ చేసి వాళ్ళ పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయు డు డిమాండ్ చేశారు. డోన్ పట్టణం నక్కి రామన్న భవన్ లో సిపిఐ మండల కార్యదర్శి ఎస్ పులి శేఖర్ పట్టణ కార్యదర్శి బి. నారాయణ ల తో కలసి విలేకరుల సమావేశం నిర్వహిచారు. ఈ సందర్బంగా రంగ నాయుడు మాట్లాడుతు రీ సర్వే పేరుతో సర్వేర్లు ఒక్కొక్క



ఎగరాకి 50 వేల నుంచి లక్ష రూపాయలు ప్రభుత్వ భూమిని పట్టా భూములుగా మారుస్తామని కలెక్టర్ కి ఇవ్వాలని పేరుతో వసూలు చేస్తున్నారు. అసైన్మెంట్ కమిటీ ఎమ్మెల్యే చైర్మన్ ఉంటాడు కాబట్టి ఎమ్మెల్యే అనుచరులకు ప్రభుత్వ భూములను ఆన్లైన్లో ఎక్కిస్తున్నారు ప్రభుత్వ భూమిలో నిరుపేదలు 40, 50 సంవత్సరాల అనుభవంలో ఉన్న వారికి ఎలాంటి పట్టా గాని ప్రభుత్వం మంజూరు చేయలేదు అలాంటి స్థానంలో ఎమ్మెల్యే అనుచరులు అధికార పార్టీ నేతలు భూములను బలవంతంగా ఆక్రమించుకుంటున్నారు. ఇలాంటి సమస్యలు ఎవరైనా తాసిల్దార్ దృష్టి కి తీసుకొని వస్తే వారు అధికార పార్టీ ఎమ్మెల్యేలకు చెప్పడం ఫిర్యాదు చేసిన లబ్ధిదారులను పోలీసులతో భయపెట్టడం సర్వసాధారణమైద్దని వారు ఆరోపించారు పాణ్యం నియోజకవర్గంలో గడివేముల మండలం కొర్రపోలురు గ్రామంలో జడ్పిటిసి మెంబర్ ఆర్.బి.చంద్రశేఖర్ తన కుటుంబ సభ్యుల పేర్ల మీద 40 ఎకరాలు భూమి ఆక్రమించుకున్న అతనిపైన ఎలాంటి చర్య తీసుకోలేదు. డోన్ మండలం లో ఉన్న సర్వేర్ ఇక్కడ ఇష్టారాజ్యంగా వివరిస్తూ భూ యజమానులు ఇబ్బందులు గురిచేస్తున్న జిల్లా కలెక్టర్ స్పందనలో ఫిర్యాదు చేసిన సరైనది కాదని వారు విమర్శించారు. రాబోయే రోజుల్లో జిల్లావ్యాప్తంగా భూ శాశ్వితకు పైన తిరుగుతున్న అక్రమాలపై పోరాటం చేస్తామని వారు హెచ్చరించారు.

# తెలంగాణలో ప్రజాపాలన సందడి

హైదరాబాద్,డిసెంబ్28 :
మొదలయ్యింది. పలు జిల్లాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్రంలో పార్టీలతో సంబంధం లేకుండా అర్హులందరికీ సంక్షేమ అందిస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపుర్ మెట్‌లో 6 గ్యారెంటీలకు సంబంధించి 'ప్రజాపాలన' దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఆయన గురువారం ప్రారంభించారు. ప్రజలెవరకూ ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని, ఇది దొరల ప్రభుత్వం కాదని ప్రజల ప్రభుత్వమని అన్నారు. మా పార్టీలోకి వస్తేనే ఇల్లు ఇస్తామని, పథకాలు అందిస్తామనే ప్రభుత్వం తమది కాదని చెప్పారు. 'పదేళ్లలో రాష్ట్ర ప్రజలు నీళ్లు, నిధులు, నియామకాలు పొందలేదు. ప్రజల చేత ప్రజల కోసం వచ్చిన ప్రభుత్వం మాది. ప్రజాపాలన అందిస్తామని చెప్పి ఒప్పించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాం. మేం ఇచ్చిన 6 గ్యారెంటీలను ప్రజల సమక్షంలోనే అమలు చేస్తున్నామని వివించారు. ప్రజల వద్దకే వెళ్లి దరఖాస్తులు స్వీకరిస్తున్నాం. అర్హులు ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రతి వంద కుటుంబాలకు ఓ కౌంటర్ పెట్టి దరఖాస్తులు స్వీకరిస్తున్నాం. ఈ రాష్ట్ర సంపదను ప్రజలకు అందిస్తాం. ప్రతి ఊరిలోనూ కౌంటర్ ఉంటుంది. జనవరి 6 వరకూ దరఖాస్తులు స్వీకరిస్తారని భట్టి వెల్లడించారు. మనది ప్రజల ప్రభుత్వమని దొరల ప్రభుత్వం కాదని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ప్రజల దగ్గరకే వెళ్లి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, తాను పాదయాత్ర చేస్తున్న సమయంలో మహిళలు వారి సమస్యలు చెప్పుకున్నారని, ప్రజల చేత ప్రజల కోసం వచ్చిన ప్రభుత్వం మనదన్నారు. తొమ్మిదేళ్లలో ఒక రేషన్ కార్డుకు దరఖాస్తు తీసుకోలేదని, ప్రజాపాలన అందిస్తామని చెప్పి ప్రజలను ఒప్పించి ప్రభుత్వం ఏర్పాటు చేశామని, తాము ఇచ్చిన ఆరు గ్యారంటీలను ప్రజల సమక్షంలో అమలు చేస్తున్నామని ఆయన వివరించారు. పదేళ్లలో రాష్ట్ర ప్రజలు నీళ్లు, నిధులు, నియామకాలు పొందలేదన్నారు. ప్రజలు దగ్గరకు వెళ్లి ఆరు గ్యారెంటీలు అమలు చేయడానికి చేస్తున్న కార్యక్రమమే ప్రజాపాలన అని చెప్పారు. ఈ కార్యక్రమం లో ఎంఎల్ఏ మల్‌రెడ్డి రంగారెడ్డి, కలెక్టర్ గౌతమ్, తదితరలు పాల్గొన్నారు. సంగారెడ్డి జిల్లాలో ప్రజాపాలన కార్యక్రమం ప్రారంభమైంది. అభయహస్తం గ్యారంటీల కోసం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం చేపట్టారు. సంగారెడ్డి జిల్లాలో కార్యక్రమాన్ని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ప్రారంభించారు. మెదక్ జిల్లాలో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలన్నీ నెరవేరుస్తుందన్నారు. ప్రభుత్వం మీ ముందు వచ్చిందని... మీ దరఖాస్తులు తీసుకుంటుందన్నారు. ప్రభుత్వాలు అంటే ప్రజలు నిర్ణయించి అధికారం ఇస్తారన్నారు. పదేళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అవకాశం ఇచ్చారని దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు.

# వ్యవస్థలను నిర్వీర్యం చేసిన జగన్.

**- టిడిపి రాష్ట్ర కార్యదర్శి, ప్రొద్దుటూరు అసెంబ్లీ టిడిపి పరిశీలకుడు ఏవీఆర్ ప్రసాద్.**

ఆంధ్ర ప్రగతి ప్రొద్దుటూరు, డిసెంబర్ 28:
రాష్ట్రంలో అన్ని రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, ప్రొద్దుటూరు అసెంబ్లీ టిడిపి పరిశీలకుడు ఏవిఆర్ ప్రసాద్ ఎద్దేవా చేశారు.గురువారం బాబు ష్యూరిటీ భవిష్యత్తుకి గ్యారెంటి లో భాగంగా ప్రొద్దుటూరు నియోజకవర్గం టీచర్స్ కాలనీ కొత్తపల్లి పంచాయతీలో ప్రొద్దుటూరు టిడిపి ఇంచార్జి డా జి.వి.ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆదేశానుసారం బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకి గ్యారెంటీ పథకాలను ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించారు.ప్రవీణ్ రెడ్డి భార్య మౌనిక,అక్క హరిత లతో కలిసి పరిశీలకుడు ఏ వి ఆర్ ప్రసాద్ ఇంటింటికి వెళ్లి బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ పథకాలను వివరించడం జరిగింది.ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలోని 15 వ వార్డు బాలాజీ నగర్ -2 లో అసెంబ్లీ టిడిపి ఇన్చార్జి ప్రవీణ్ కుమార్ రెడ్డితో కలిసి భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో ఏ వి ఆర్ ప్రసాద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏవిఆర్ ప్రసాద్ మాట్లాడుతూ వైసీపీ దౌర్జన్యాలు బెదిరింపులకు భయపడేది లేదని స్పష్టం చేశారు.ప్రజా సమస్యలపై పోరాటం, ప్రజా సంక్షేమం కోసం టిడిపి మినీ మేనిఫెస్టో అంశాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని పార్టీ నాయకులు కార్యకర్తలకు పిలుపునివ్వడం జరిగింది.వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం రావడం ఖాయమని అన్నారు.వైసీపీ ప్రజా కంటక పాలనపై ప్రజలు తిరగబడే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు.అన్ని వర్గాల ప్రజలు వైసీపీ ప్రభుత్వ తీరును చూసి అసహ్యించుకుంటున్నారని విమర్శించారు.చంద్రబాబు పై అక్రమ కేసులు బనాయించి వైసీపీ నాయకులు చేస్తున్న అవినీతి ఆరోపణలు,అక్రమ కేసులు, వేధింపులను చూసి సామాన్య ప్రజల దగ్గర నుంచి ప్రపంచవ్యాప్తంగా ఎంతో మంది మేధావులు,వివిధ రాజకీయ పార్టీల ప్రముఖులు సైతం వైసీపీ ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండిస్తున్నారని ఏవిఆర్ ప్రసాద్ పేర్కొన్నారు. అంగన్వాడీలు, మున్సిపల్ కార్మికులు,సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన కోరికలను ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కడప పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరి,మాజీ కౌన్సిలర్ భాగ్యమ్మ, కృష్ణవేణి,ప్రసాద్ రెడ్డి బూత్ ఇంఛార్జి , సుబ్బిరెడ్డి ,రామచంద్రారెడ్డి,సుబ్బారాయుడు,బూత్ ఇంఛార్జి కృష్ణవేణి, గంగాధరెడ్డి, జమాల్, కొత్త పేట ఆర్ నరసింహ రెడ్డి, సాంబశివుడు,ఖాజా మస్త కాలనీ,లింగాపురం నాగేంద్ర, భగసింగ్ కాలనీ పట్నం మాబాష,గోపవరం గగ్గుటూరి గౌస్ మొహిద్దీన్,భగాసింగ్ కాలనీ ఉమర్ పల్లా రాజు టిడిపి నాయకులు కార్యకర్తలు నందమూరి అభిమానులు, జనసేన కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన వసతులు కల్పించాలి.

**-పి.వై.ఎల్ నాయకులు ఆనంద్.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 28:
నంద్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో కనీస వసతులు కల్పించాలని ప్రగతిశీల యువజన సంఘం (పి.వై.ఎల్)నాయకులు ఆనంద్ డిమాండ్ చేశారు. గురువారం నాడు స్థానిక నంద్యాల నగరంలో నంద్యాల జిల్లా ప్రభుత్వ వైద్యశాల సూపరిండెంట్ (ఎం .ఓ) డి. ప్రసాద్ కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా పి.వై.ఎల్ నాయకులు ఆనంద్ మాట్లాడుతూ నంద్యాల జిల్లా ప్రభుత్వ వైద్యశాల నందు అల్ట్రాసౌండ్ మరియు న్యూరో విభాగానికి చెందిన వైద్యులు లేకపోవడంతో రోగులు అనేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. నంద్యాల జిల్లా వైద్యశాలకు చుట్టుప్రక్కల ప్రాంతాల నుండి పెద్ద మొత్తంలో ప్రతిరోజు వైద్య అవసరాల కొరకు వస్తున్నారని రోగులు సంబంధిత డిపార్ట్మెంట్ కి వెళ్ళినప్పుడు డాక్టర్లు



సరైన వైద్యం అందించడం లేదని అన్నారు. అంతే కాకుండా కొందరు ప్రభుత్వ వైద్యులు మా ఆస్పటల్ నందు సౌకర్యాలు లేవని బయటకు వెళ్లి ప్రైవేటు వైద్య హాస్పిటల్ లో చూపించకుండానే చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఇదెక్కడి న్యాయం అని ఏదైనా డాక్టర్లతో వాదించగా మీరు పోయి జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసుకొండని నిర్లక్ష్యంగా చెబుతున్నారని తెలిపారు. కావున ఇప్పటికైనా తక్షణమే జిల్లా ప్రభుత్వ వైద్యశాల అధికారులు మరియు నంద్యాల జిల్లా కలెక్టర్ గారు తక్షణమే స్పందించి ఆసుపత్రి నందు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో పి.వై.ఎల్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# పసుపు కుంకుమలతో, మేలతాళాలతో, మాజీ మంత్రి భూమా అఖిలప్రియకు స్వాగతం.

**-ముకుందాపురంలో బైరం వంశీయుల ఆదరణ.**

**-భూమా దంపతుల చిత్రపటాలకు నివాళులర్పించిన మాజీమంత్రి భూమా అఖిలప్రియ.**



ఆంధ్ర ప్రగతి రుద్రవరం డిసెంబర్ 28:
రుద్రవరం మండలంలోని ముకుందాపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు దివంగత బైరం ప్రభుదాస్ కుమారులు మాజీ మంత్రి భూమా అఖిలప్రియకు ఘన స్వాగతం పలికారు.గురువారం బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా మాజీ మంత్రి భూమా అఖిలప్రియ గ్రామానికి వచ్చిన సందర్భంగా బైరం ప్రభుదాస్ కుమారుల ఆహ్వానం మేరకు వారి స్వగృహానికి వెళ్లి అక్కడ వారి ఇంటిలో ఉన్న దివంగత నేతలు భూమా నాగిరెడ్డి ,శోభా నాగిరెడ్డి, చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బైరం వంశీయులు మాజీ మంత్రి భూమా అఖిలప్రియ కు పసుపు కుంకుమలు అందజేశారు. బైరం వంశీయులు పార్టీ ఆవిర్భావం నుంచి భూమా వర్గంలో ఉంటూ పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని వారి ఆదరణ మరువలేందని భూమా అఖిలప్రియ అన్నారు.
ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోరె,సంజీవ రాయుడు,టిడిపి కార్యకర్తలు, పలువురు బైరం వంశీయులు, కాలనీవాసులు పాల్గొన్నారు.



అదుర్స్ అందమైన అషు రెడ్డి ఈసారి ఎల్లో డ్రెస్ లో మరింత అందంగా కనిపిస్తూ ఆహా అదుర్స్ అనిపించుకుంటోంది అంటూ కామెంట్స్ వస్తున్నాయి. సోషల్ మీడియా ద్వారా జూనియర్ సమంత అంటూ పేరు దక్కించుకున్న అషు రెడ్డి చాలా తక్కువ సమయంలోనే బుల్లితెరపై సందడి చేసింది. ముఖ్యంగా బిగ్ బాస్ లో ఈ అమ్మడు ఎంట్రీ ఇచ్చిన తర్వాత తెలుగు ప్రేక్షకులకు సుపరిచితురాలు అయిన విషయం అందరికి తెల్సిందే. హీరోయిన్ గా కూడా అషు రెడ్డికి ఆపర్లు వచ్చేంత అందంగా ఉంటుంది అనడంలో సందేహం లేదు. బిగ్ బాస్ తర్వాత సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ అయిన ముద్దుగుమ్మ అషు రెడ్డి సినిమాల్లో కూడా వరుసగా నటిస్తూ వచ్చింది. అయితే వచ్చిన ప్రతి ఒక్క ఆఫర్ కి ఓకే చెప్పకుండా మెల్ల మెల్లగా సినిమాలు చేస్తోంది. సోషల్ మీడియాలో రెగ్యులర్

# ఎల్లో ఎల్లో అషు అందాలు

గా అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేసే అషు రెడ్డి మరోసారి తన అందమైన ఫోటోలను షేర్ చేసి అందరి దృష్టిని ఆకర్షించింది. అందమైన అషు రెడ్డి ఈసారి ఎల్లో డ్రెస్ లో మరింత అందంగా కనిపిస్తూ ఆహా అదుర్స్ అనిపించుకుంటోంది అంటూ కామెంట్స్ వస్తున్నాయి. అషు రెడ్డి ఇంత అందంగా ఉన్నా కూడా తెలుగు అమ్మాయి అవ్వడం వల్ల సినిమాల్లో హీరోయిన్ గా ఆఫర్లు పెద్దగా రావడం లేదు. కానీ ఇతర భాషల్లో అషు రెడ్డి ప్రయత్నిస్తే తప్పకుండా ఆఫర్లు చాలానే వస్తాయి అనే అభిప్రాయం ను చాలా మంది వ్యక్తం చేస్తున్నారు. మరి అషు ఆ దిశగా ఏమైనా ప్రయత్నాలు చేస్తుందా చూడాలి

# అందాల 'గని' హీరోయిన్



బాలీవుడ్ స్టార్ ఫిల్మ్ మేకర్ మహేష్ మంజ్రేకర్ కుమార్తె అయిన సాయి మంజ్రేకర్ తెలుగులో 'గని' చిత్రంతో అడుగు పెట్టింది బాలీవుడ్ స్టార్ ఫిల్మ్ మేకర్ మహేష్ మంజ్రేకర్ కుమార్తె అయిన సాయి మంజ్రేకర్ తెలుగులో 'గని' చిత్రంతో అడుగు పెట్టింది. వరుణ్ తేజ్ హీరోగా నటించిన ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద బొక్క బోర్లా పడింది. దాంతో తెలుగులో ఈమెకు దక్కాల్సిన గుర్తింపు దక్కక పోవడంతో పాటు పెద్దగా ఆఫర్లు కూడా రావడం లేదు. అడవి శేష్ తో కలిసి ఈమె నటించిన మేజర్ సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకున్నా కూడా ఆ సినిమాతో కూడా దక్కాల్సిన గుర్తింపు దక్కలేదు. దాంతో తెలుగు సినిమాలకు దూరంగా ఉండి బాలీవుడ్ లో సినిమాల ఆఫర్ల కోసం ఈ అమ్మడు ప్రయత్నించింది. దబంగ్ 3 సినిమా లో హిందీలో అడుగు పెట్టిన ఈ అమ్మడు మళ్లీ అక్కడే బిజీ అవుతోంది. ఇక సోషల్ మీడియా ద్వారా అప్పుడప్పుడు ఈ అమ్మడు మెరుపులు మెరిపిస్తూ ఉంటుంది. తాజాగా మరోసారి ఈమె తన అందమైన ఫోటో షూట్ ను షేర్ చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది. బ్లాక్ డ్రెస్ లో సాయి మంజ్రేకర్ చాలా అందంగా కనిపిస్తోంది. అంతే కాకుండా ఆమె అందమైన ఎక్స్‌ప్రెషన్స్ తో చూపరులను కవ్విస్తోంది. ఈరేంజ్ లో అందంగా ఉన్నా కూడా టాలీవుడ్ లో ఈమెకు దక్కాల్సిన గౌరవం మరియు గుర్తింపు దక్కక పోవడం విచారకరం. బాలీవుడ్ లో ఈ అమ్మడు స్టార్ హీరోయిన్స్ కి పోటీ అయ్యే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి



# మంచులక్ష్మి.. మరోసారి మైండ్ బ్లాక్ లుక్

నాలుగు పదుల వయసులోనూ అందంగా రెడీ అయి గ్లామర్ ఫోటో షూట్లు చేస్తుంది. డైలాగ్ కింగ్ మంచు మోహన్ బాబు వారసురాలిగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది మంచు లక్ష్మి. ఒకప్పుడు నటిగా మెప్పించింది. నిర్మాతగా సినిమాలు చేసింది. బుల్లితెరపై యాంకర్ గా ఆకట్టుకుంది. పేదలకు సహాయం చేయడంలో కృషి చేసింది. ఇప్పుడు వ్యాపారాలు, సినిమాలపై ఫోకస్ పెట్టింది. అదే సమయంలో ఫిట్ నెస్ కు ఎక్కువ ప్రియారిటీ ఇస్తోంది. ఇటీవల ఆమె ఫిట్‌నెస్ చూస్తే వాహ్ అనిపిస్తుంది. ఆమె గ్లామర్ ఫోటోలు, మెరుపులు చూస్తే మతిపోవాల్సిందే. హీరోయిన్లకు గట్టి పోటీ ఇస్తుందా అనేలా రెడీ అవుతుంది. నాలుగు పదుల వయసులోనూ అందంగా రెడీ అయి గ్లామర్ ఫోటో షూట్లు చేస్తుంది. కుర్రాళ్ల మతిపోగొడుతుంది. తాజాగా రెడ్ కలర్ లాంగ్ ఫ్రాక్ లో మెరిసింది. కొంటె చూపుతో అట్రాక్ట్ చేస్తోంది. ఓ కారులో దిగిన ఫొటోను షేర్ చేసింది. ప్రస్తుతం ఆమె పిక్ ఫుల్ వైరల్ గా మారింది. మంచు లక్ష్మి గ్లామర్ కు నెటిజన్లు పాజిటీవ్ గా రియాక్ట్ అవుతున్నారు. సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్ గా ఉండే మంచు లక్ష్మి.. తనకు సంబంధించిన అప్డేట్స్ అందిస్తూ ఉంటుంది. ఎప్పటికప్పుడు తన సినిమా, ఫ్యామిలీ అప్డేట్స్ షేర్ చేయడంతో పాటు సమాజంలో జరుగుతున్న పలు అంశాలపై రియాక్ట్ అవుతూ ఉంటుంది. అయితే చాలా మంది మంచు లక్ష్మి మాట్లాడే మాటలు, మాట్లాడే విధానాన్ని ట్రోల్ చేస్తూ ఉంటారు. కానీ, ఆమె సమాజానికి చాలా మేలు చేసే పనులు చేస్తూ ఉంటుంది. స్కూళ్లను దత్తత తీసుకోవడం, ఆ స్కూళ్లలోని పిల్లలకు మంచి విద్య, అని వసతులు అందించేలా ఆమె కృషి చేస్తూ ఉంటుంది. ఈ విషయాల గురించి మాత్రం తక్కువగా మాట్లాడుతూ ఉంటారు. గతేడాది మోహన్ లాల్ నటించిన మాన్ స్టర్ మూవీతో ప్రేక్షకులను మంచు లక్ష్మి అలరించింది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద పర్వాలేదనిపించింది. ప్రస్తుతం అగ్ని పర్వతం అనే లేడీ ఒరియెంటెడ్ చిత్రంలో నటిస్తుంది. ఇక ఈ సినిమా నిమా నుంచి రిలీజ్ అయిన పోస్టర్ కు మంచి రెస్పాన్స్ దక్కింది

# యాంకర్ స్రవంతి.. మరోసారి బికినీ కంటే ఘాటుగా..

ఆ ఇంటర్వ్యూలో రాయలసీమ యాసలో మాట్లాడుతూ స్రవంతి అందరినీ ఆకట్టుకుంది. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, లెక్కల మాస్టర్ సుకుమార్ కాంబోలో తెరకెక్కిన పుష్ప సినిమా ఇంటర్వ్యూతో ఒక్కసారిగా లైమ్ లైట్ లోకి వచ్చింది యాంకర్ స్రవంతి చొక్కారపు. ఆ ఇంటర్వ్యూలో రాయలసీమ యాసలో మాట్లాడుతూ స్రవంతి అందరినీ ఆకట్టుకుంది. అలా సూపర్ క్రేజ్ సంపాదించుకుని బిగ్ బాస్ హౌస్ లోకి అడుగుపెట్టే ఛాన్స్ కొట్టేసింది. బిగ్ బాస్ హౌస్ లోకి వెళ్లాక అక్కడ తన యాటిట్యూడ్, అందంతో తెలుగు వారిని ఆకట్టుకుంది. తన ఆటతీరుతో ప్రేక్షకులను మెప్పించింది. కానీ టాప్–5 వరకు కూడా ఉండలేకపోయింది. అయితే బిగ్ బాస్ షోకు వెళ్లే ముందు వరకు కొద్ది మందికే తెలిసిన భామ.. ఆ తర్వాత సూపర్ పాపులారిటీ దక్కించుకుంది. సోషల్ మీడియాలో కూడా విపరీతంగా ఫాలోవర్లను పెంచుకుంది. ఎప్పటికప్పుడు గ్లామరస్ ఫొటోలను పోస్ట్ చేస్తూ సందడి చేస్తోంది. పెళ్లైనప్పటికీ గ్లామర్ షోను ఏమాత్రం తగ్గించడం లేదు. డైలీ కొత్త కొత్త ఫొటో షూట్స్ ను పోస్ట్ చేస్తూ కుర్రకారుకు మైకం తెప్పిస్తోంది. త్జాజాగా ఆమె పోస్ట్ చేసిన పిక్స్ ఫుల్ వైరల్ గా మారాయి. వైట్ అండ్ పింక్ కలర్ డ్రెస్ లో అదిరే పోజులు ఇచ్చింది స్రవంతి. ఓ బీజ్ వద్ద చిన్న బ్యాగ్ పట్టుకుని దిగిన ఫొటోలను పోస్ట్ చేసింది. చిన్న జీవితం బ్రో, నచ్చినట్లు బతికడమే అంటూ క్యాప్షన్ ఇచ్చింది. ఈ బ్యూటీ ఫొటోలను చూసిన నెటిజన్లు ఫిదా అయిపోయారు. స్రవంతి హీరోయిన్ మెటీరియల్ అంటూ కామెంట్లు చేస్తున్నారు. నవ్వుతో మాయ చేస్తున్న ఆమె ఫొటోలను ఫ్యాన్స్ తెగ రీషేర్ చేస్తున్నారు. ఆ మధ్యకాలంలో ఎక్కువగా సంప్రదాయ దుస్తుల్లోనే అందాలు ఆరబోసిన ఈ వయ్యారి.. కొన్ని నెలలుగా గ్లామర్ డోస్ పెంచేసింది. సూపర్ పోజులతో కుర్రకారుకు కిర్రెక్కిస్తుంది. సోషల్ మీడియా యూజర్లు డైలీ తన ఇన్ స్టాగ్రామ్ అకౌంట్ చూడాలన్నట్లు హీటెక్కిస్తోంది. మరోవైపు ఈ అమ్మడికి ఇప్పుడిప్పుడే సినిమా ఆఫర్స్ కూడా వస్తున్నట్లు తెలుస్తోంది. చూడాలి మరి ఈ భామ సినిమా కెరీర్ ఎలా ఉండనుందో.

